తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
02 మే 2025
పేజీలు : 08



## కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : కుంజా సూర్య

**మంగపేట మే01(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య అన్నారు. గురువారం నరసింహసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముడిగ రాములు ఇటీవల మరణించగా ఈ విషయం తెలుసుకున్న సూర్య వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని తక్కెళ్ళగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య సోదరుడి కూతురు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమన్ రెడ్డి, రాష్ట్ర ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీను, జిల్లా ప్రచార కమిటీ పూజారి సురేందర్, జిల్లా ఆర్టిఐ చైర్మెన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజలెన్స్ మెంబర్ మురుకుట్ల నరేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే

**ప్రజా ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమమే లక్ష్యం : రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ ప్రతినిధి , మే 1(జనంసాక్షి):** దేశానికి వెన్నెముక శ్రామిక శక్తియని, వారి అవిశ్రాంత, అంకిత భావానికి ఐక్యత, పోరాటాలకు గుర్తింపుగా కార్మిక దినోత్సవం నిలుస్తుందని , ప్రజా ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి లక్ష్మీపురం మార్కెట్ లో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు,మహిళా, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.సమాజ శ్రేయస్సు కోసం, తమ కుటుంబం కోసం కార్మికులు సాధించిన విజయాలు సహకారం మరిచిపోలేనిదని అన్నారు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని తెలిపారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజని, ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని మంత్రి తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా మంత్రి. కలెక్టర్ తో కలసి మార్కెట్ కలియతిరిగి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కూరగాయల వ్యాపారులను ఆడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కార్మిక విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని కార్మికులు మంత్రిని వినతి పత్రాన్ని అందించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు కార్మికులు జిల్లా అధికారాలు పాల్గొన్నారు.





## పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ**

**నూగూర్ వెంకటాపురంమే 01(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో ఐక్య పోరాటంతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని మేడేస్ఫూర్తితో కార్మికులు పోరాడాలని సిపిఐ (ఎం ) జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సాంబశివ మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదులు చచ్చిపోతున్నారని ఆయన అన్నారు. నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని ఎద్దేవా చేశారు. దేశ సమస్యను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం మండల కేంద్రంలోని కర్రెగుటను 24 వేల మంది పోలీసులతో చుట్టుముట్టమని చెబుతుందన్నారు. కర్రెగుటలు ఆక్రమిత కాశ్మీర్లోది కాదని భారత దేశంలోనే ఉందని గుర్తు చేశారు. మే డే సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి దుర్గమ్మ సెంటర్ వరకు మే డే వర్ధిల్లాలంటూ భారీ సంఖ్యలో కార్మికులు ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శిగ్యానం వాసు, మండల కమీటీ సభ్యులు,కట్లా నరసింహ చారి, కుమ్మరి శీను, కోగిల మాణిక్యం, వాయిలాల పోశాలు,రాంబాబు, కాపుల వెంకటేశ్వర్లు, చిట్టెం ఆదినారాయణ, మడకం శివాజీ పండా శీను, ప్రముఖ వ్యాపారి గుర్రం పుల్లారావు, జొన్నల నాగేశ్వరావు సిఐటియు నాయకులు రమణ, సడాలు, రత్నకుమారి, జనగం శ్రీను, ముదిబాక వీరబ్రహ్మం, సత్యనారాయణ, సంద్ర సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు



**చిట్యాల మే1(జనంసాక్షి)** మండల కేంద్రంలో గురువారం సివిల్ సప్లై హమాలీలు ,ఏఐటియుసి ఆధ్వర్యంలో 139వ కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలి సరిగోమ్ముల సురేష్ కార్మిక జెండా ఆవిష్కరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లుగా హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి కార్మికుల ఓట్లన్నీ దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విషయాన్ని మర్చిపోయింది .ఇప్పటికైనా ప్రభుత్వం హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని , ప్రతి కార్మికుడికి రెండు గదుల ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలన్నారు .పనిచేసే ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఈ ప్రభుత్వం ప్రతి కార్మికుడికి 20 లక్షల ఇన్సూరెన్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు గుర్రం నరసయ్య, మొలుగూరి ఐలయ్య ,బండారి మధుకర్ ,కట్కూరి కుమారస్వామి, జన్నే సుమన్,శీలపాకనాగరాజు, దాసారపు సుజన్ కుమార్, బోట్ల సారంగపాణి, పర్లపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యం

**అన్నదాత కళ్ళల్లో కన్నీళ్లు.. ముద్దగా మిగిలిన ధాన్యం**

**గాలి బీభత్సంతో రైతులు అతలాకుతలం**



**ములుగు ప్రతినిధి, మే 01(జనం సాక్షి) :** ములుగు జిల్లా వ్యాప్తంగా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అమ్ముకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. జిల్లాలో కొడుతున్న వర్షాలకు మరియు వీదూరు గాలులకు రైతన్న లు ఆగమాగం అవుతున్నారంటే దీనికి తోడు కొంతమంది రైతులు ఇబ్బందులు పడలేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకొని కొంత సొమ్ము చేసుకున్నారు. నల్లగుంట ప్రాంతాలలో ప్రభుత్వం మద్దతు ధరకు అమ్ముకుందామని వేచి చూసిన రైతుల కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాయాల్సి వస్తుంది. వర్షాలు వల్ల రైతు కళ్ళల్లో కారం కొట్టినట్టు అవుతుంది. ఎకరం, రెండు ఎకరాలు సాగు చేసిన రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మిల్లర్లు సైతం రాజకీయ పలుకుబడి ఉన్న బడా రైతులవి మాత్రం ఎటువంటి తరుగు లేకుండా దిగుమతి చేసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో సన్న చిన్న కారు రైతులు కాస్తోకూస్తో ధాన్యం అమ్ముకున్న మిల్లర్ల చేతిలో తరుగు రూపంలో బలవుతున్నారు. అన్నదాతలు అడుగడుగున దోపిడీకి గురవుతున్న నోరు విడిచి మా సమస్య ఇది అనే ఏ ఒక్క అధికారికి విన్నవించుకునే పరిస్థితి లేకుండా ఉంది. క్షేత్రస్థాయిలో రైతు సమస్యలు కళ్ళకట్టినట్టు కనబడుతున్న ఏ ఒక్క అధికారి కూడా నోరు మెదపడం లేదు. ఎక్కువగా తాలు, తేమ ఉంది, అందుకే కింటా కి 10 కేజీలు తరుగు తీస్తున్నాం, ఇష్టమైతే ఇవ్వు లేకపోతే వెళ్ళిపో అని ఖరాఖండిగా చెబుతున్నారు. మిల్లర్ల ఆంక్షలు, తమ సమస్యలను ఉన్నత అధికారులకు చరవాణి ద్వారా తెలియపరచాలని ప్రయత్నించిన వారు అందుబాటులో లేని అలసత్వం, దళారుల దోపిడీ, అకాల వర్షాలు, ప్రభుత్వ ఉదాసీనత, వర్షాల ప్రభావంతో హమాలీల కొరత, వెరసి అన్నదాత నడ్డి విరుస్తున్నాయి అనే చెప్పాలి. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు మాత్రం చోద్యం చూస్తూ ఉండిపోతున్నారు.

# కాళేశ్వర ఆలయ ప్రధాన అర్చకుని పదవీ విరమణ

**కాళేశ్వరం, మే01, (జనంసాక్షి):** తెలంగాణలోని ప్రముఖ శివ క్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ పదవీ విరమణ చేశారు. 1982 లో ఆలయ అర్చకునిగా నియమితులైన ఆయన తెలంగాణ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పురస్కారం వంటి పలు అవార్డులు అందుకున్నారు.ఆలయ జీర్ణోద్ధరణ సందర్భంగా జరిగిన కుంభాభిషేకంలో అర్చకునిగా విధులు నిర్వహించిన ఆయన 2025లో జరిగిన మహా కుంభాభిషేకంలో ప్రధాన అర్చకునిగా సేవలందించారు. ఆలయ అర్చక హెూదాలో ఆయనకు 4 గోదావరి పుష్కరా లు,3 ప్రాణహిత పుష్కరాలు, 3 సరస్వతి పుష్కరాలలో పాల్గొన్న అనుభవం ఉంది. ఆయనకు భార్య స్వరూప రాణి, ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.కుమారులు ,కుమార్తెలు అందరూ వారి వారి జీవితాలలో స్థిరపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పార్వతి శుభానంద అమ్మవారికి అందించిన బంగారు కిరీటం ఆయన చేతుల మీదుగానే అలంకరించారు.ఆయన పదవి విరమణ సందర్భంగా దేవస్థానం కళ్యాణ మండపం వద్ద సిబ్బంది ఆధ్వర్యం లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్. మ హేష్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది ,మాజీ చైర్మన్లు ఎనమండ్ర వామన్ రావు, కోట రాజబాబు,గుడాల శ్రీనివాస్, మాజీ ధర్మకర్తలు మెంగాని అశోక్, శ్యాంసుందర్ దేవుడా, పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతయ్య మరియు కాళేశ్వరం గ్రామస్తులు కామిడీ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మి. రేవెల్లి నాగరాజు, త్రిపురారి కృష్ణమూర్తి శర్మ దంపతులకు శాలు వాలు కప్పి సన్మానం చేసినారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు.



# 4 లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

- ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ రమేష్
- భూపాలపల్లిలో 22 సెంటర్లలో ఘనంగా మేడే వేడుకలు

**భూపాలపల్లి , మే 1 (జనంసాక్షి):** చికాగో నగరంలో కార్మికులు చిందించిన మేడే స్ఫూర్తితో హక్కులను సాధించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ మోట పలుకుల రమేష్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ తో పాటు 22 సెంటర్లలో మేడే వేడుకలను ఏఐటీయూసీ, సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ కొమురయ్య భవన్ నుండి కారల మార్క్స్ కాలనీ రాజీవ్ అంబేద్కర్ జయశంకర్ సెంటర్ల మీదుగా తాహాశీల్దార్ కార్యాలయం మీదుగా ఏఐటియుసి కార్యాలయం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై అరుణ పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికాగో నగర ంలో చిందించిన అమరుల త్యాగం ఫలాలే కార్మికు లు అనుభవిస్తున్న కార్మిక చట్టాలని పేర్కొన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కుల ను కేంద్రంలో మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టా లను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు. దేశంలో ఉన్న సంపదను కార్పొరేట్ శక్తులకు ఆదాని, అంబానీల కు దారదత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని మండిపడ్డారు. సింగరేణిలో ప్రైవేట్ విధానాన్ని అమలు చేస్తూ సింగరేణి సంస్థను నిర్వీ ర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా రాష్ట్ర భుత్వాలు ప్రైవేటుపరాన్ని రద్దు చేయాల ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20న కార్మిక సమస్యలపై పరిష్కారానికి నిర్వహించే సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అట్లాగే రాష్ట్రంలో కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దమన కాండను నిలిపివేసి మావో యిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈ సందర్భంగా కోరారు. కార్మికుల పక్షాన నిరంతరం ఎర్రజె ండా పక్షాన పోరాటాలు ఎఐటియుసి నిర్వహి స్తుందని కార్మిక హక్కుల రక్షణ ధ్యేయంగా ఏఐటి యుసి పనిచేస్తుందని కార్మికుల అందరికీ రమేష్ మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శిలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి జి శ్రీనివాస్ ఎం విజేందర్, కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జి నూకల చంద్రమౌళి, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు క్యాతరాజు సతీష్, సుగుణ నేరెళ్ల జోసెఫ్ శ్రీకాంత్, కార్మికులు ఏ ఐటీయూసీ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# విజయం సాధించాలంటే పట్టుదల అవసరం

- పదవ తరగతి టాపర్లకు జిల్లా కలెక్టర్ అభినందన

**నిర్మల్ రూరల్,మే1(జనంసాక్షి):** విజయం సాధించాలంటే పట్టుదల అవసరమని, కష్ట పడితే ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల ఖానాపూర్‌కు చెందిన జాదవ్ ఈశ్వర్ 561 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలవగా,భుక్యా గౌతమ్ 558 మార్కులు సాధించి ప్రతిభను చాటాడు.ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ విద్యార్థులను స్వయంగా కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో శాలువాలతో సత్కరించి,మిఠాయిలు తినిపిస్తూ అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థుల విజయం గర్వించదగిన విషయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి ఇది నిదర్శనమని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం వల్లే ఈ ప్రతిభ వెలుగులోకి వచ్చింది అని వివరించారు. ఈ ఫలితాలు జిల్లా యంత్రాంగానికి నూతన



ఉత్తేజానిస్తాయని తెలిపారు.కష్టపడితే ఎలాంటి లక్ష్యానికైనా చేరుకోవచ్చని,జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలంటే పట్టుదలతో చదవాలంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ,సీపీఓ జీవరత్నం, వ్యాయామ ఉపాధ్యాయులు భుక్యా రమేష్, ఇతర ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**నస్పూర్, మే 1, (జనంసాక్షి):** కార్మికుల హక్కులు,సింగరేణి పరిరక్షణ కోసం ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, ఏరియా ఏఐటియుసి ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు లు పిలుపునిచ్చారు.గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 గనిలో ఘనంగా నిర్వహించిన 139వ మే డే దినోత్సవ వేడుకలలో వారు పాల్గొని మాట్లాడారు.చికాగో నగరంలో 20 గంటల పని దినాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల రక్తంతో ఎరుపెక్కిన జెండానే ఎర్రజెండా అని,ఆ అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని కార్మికవర్గ ప్రయోజనాలు,హక్కుల కోసం ఆ యొక్క స్ఫూర్తితో సాధించుకున్న 44 చట్టాలను తుంగలో తొక్కి 4 కోడ్ల పేరుతో పాలక పక్షం కార్మిక వర్గం పైన దాడి చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని, కాబట్టి ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి సంఘం సదానందం,జిఎం చర్చల కమిటీ సభ్యుడు గొర్రె నరసయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కార్యూరి నగేష్,ఫిట్ కమిటీ ఉపాధ్యక్షుడు చిలుక రామచందర్,ట్రేడ్స్ మెన్ ఇన్చార్జి సురేష్,షిఫ్ట్ కార్యదర్శులు వై సంపత్ కుమార్,రియాజ్,రాజేష్,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి,మే01(జనంసాక్షి):** ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను మండలంలోని పలు గ్రామాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆసరెల్లి, రుద్ర గూడెం, నారక్కపేట గ్రామాలతోపాటు మండల కేంద్రంలోనూ మే డే వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ కార్యదర్శి కడియాల మనోహర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం కలిసి కట్టుగా పోరాడాలని తెలిపారు. ప్రభుత్వాలు మారిన కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చెన్నారావుపేట, మే 1(జనంసాక్షి):** నేడు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ నర్సంపేట ఆపరేషన్ డిఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ లు గురువారం తెలిపారు. 33 కెవి చెన్నారావుపేట విద్యుత్ లైన్లలో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. 33/ 11 కేవి అమీనాబాద్, 33/11 కెవి చెన్నారావుపేట ఉప కేంద్రాలలోని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

# ఘనంగా ఆర్కేపిలో మే డే వేడుకలు



**రామకృష్ణాపూర్, మే 01 (జనంసాక్షి) :** పట్టణంలో 139వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చారిత్రాత్మక మేడే ఆవిర్భావ నేపథ్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకుని వారి త్యాగాలకు పలువురు కార్మిక సంఘ నాయకులు, రాజకీయ నాయకులు ఘన నివాళులర్పించారు. సిపిఐ కార్యాలయం ఆవరణలో అక్బర్ ఆలీ, సిహెచ్పి సమీపంలో ఏఐటియుసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో తేజావత్ రాంబాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, సీఐటియు కార్యాలయం ఆవరణలో పార్టీ నాయకులు సాంబారి వెంకటస్వామి, రామగిరి రామస్వామి, రజక సంఘం కార్యాలయం ఆవరణలో అధ్యక్షుడు నడిగోట తిరుపతి , సింగరేణి సివిల్ కార్యాలయం సమీపంలో ఐఎన్టీయుసి నాయకులు సంగ బుచ్చయ్య, శ్రీనివాస్ గౌడ్, మేకల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు యాకుబ్ ఆలీ, తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, అధ్యక్షులు జిలకర రాయమల్లు లు జెండాలు ఎగరవేసి మే డే దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఆర్మీ జవాన్ కి గ్రామస్తులు సన్మానం



**సారంగాపూర్ మే 1 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని వైకుంఠాపూర్ (ధోనిగమ్) గ్రామనికి చెందిన ఎస్ ప్రకాష్ వీధి నిర్వహణలో గత 17 సంవత్సరాలుగా ఇండియన్ ఆర్మీ నందు మన దేశానికి సేవలందించి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా వైకుంఠాపూర్ గ్రామ విడిసి ,యువకులు అందరూ కలిసి అతనికి శాలువాతో సన్మానించి పూల మాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుందాం: సిపిఎం

- మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**మంగపేట మే 01(జనంసాక్షి):** ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భారతదేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని చేయాలి అని మండల సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు ముత్యాలు అధ్యక్షతన సభను నిర్వహించగా ముఖ్యఅతిధులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు కష్టజీవులు తమ శ్రమకు తగ్గ ఫలితం రావాలని పని గంటలు తగ్గించాలని 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో చేసిన పోరాటాల ఫలితంగా రక్తం చిందించగా వేలాది మంది అమరులైన క్రమంలో ఎర్రజెండా ఆవిర్భవించి మేడే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి అన్నారు. రక్తం మడుగులో ఉన్న అణగారిన కార్మిక వర్గాలు తమ నాయకుల నెత్తుటి మరకలతో తడిసిన బట్టను ఎర్రజెండాగా మలుచుకొని పోరాటాలకు సిద్ధమయ్యారని అన్నారు. ఇదే ఎర్ర జెండా పోరాటాలకు అండ అని కార్మికులకు గుర్తుగా చూస్తే కర్షకులకు గుర్తుగా కొడవలి అని నినాదంతో ఎర్రజెండా ఆవిర్భవించిందన్నారు. కార్మికులు కర్షకులు హమాలీలు తమ శ్రమ ద్వారా సంపద సృష్టిస్తున్నారని ఆ సంపదలో వారికి వాటా దక్కడం లేదని అన్నారు. అణగారిన వర్గాలు కార్మికవర్గం తమ శ్రమ ద్వారా సంపద ఉత్పత్తి చేసి సమాజం యొక్క అవసరాలు తీరుస్తున్నారని ప్రజల కడుపు నింపడానికి తమ రక్తాన్ని ధారపోస్తున్నారని అన్నారు. పేదలు, కార్మికులు తాము సృష్టించిన సంపదపై తమకే హక్కు లేకుండా పోతుందని అన్నారు. కార్మిక సంపద పరాన్న భక్తులకు ఎటువంటి శ్రమ చేయని వారు అనుభవిస్తుంటే కష్టం చేసిన కార్మికులు ఆకలి అలసట పేదరికం దారిద్రంలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదులు కార్పొరేట్ శక్తులు ఏకమై దేశాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ రైతులకు వ్యతిరేకంగా మూడు చట్టాలు తెచ్చాడని, వ్యవసాయ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చట్టం చేశాడని, ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రైతాంగం సుదీర్ఘ పోరాటం చేసి వేయి మంది అమరులయ్యారని ఢిల్లీని మోడీని ఊపిరి పీల్చకుండా దిగ్బంధించి రైతు చట్టాలు ఆగిపోయాయని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వకుండా రాబోయే రోజుల్లో జరిగే పోరాటాలలో పాల్గొని కేంద్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, సిపిఎం మండల కార్యదర్శి జాగటి చిన్నా, సీనియర్ నాయకులు ముత్యాలు, దేవయ్య, ఎన్ఎస్ ప్రసాద్, సిపిఎం నాయకులు పూనం నాగేష్ పాల్గొన్నారు.




# కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నమే మేడే

- కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్

**భీమదేవరపల్లి:ఏప్రిల్ 01(జనంసాక్షి) :** శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా శ్రమ గౌరవం కోసం కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నం, కార్మికుల రక్తంతో రాసిన చరిత్రే మేడేనని, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. బీమదేవరపల్లి మండలం ములకనూరులో మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1886న చికాగోలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోసం కార్మికులు సాగించిన పోరాటంలో చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో కార్మికులు శాంతియుత ర్యాలీ చేస్తుండగా, కార్మిక ఉద్యమాన్ని అణిచివేసేందుకు పెట్టుబడిదారులు పోలీసులతో కార్మికులపై కాల్పులు జరిపించడం జరిగిందని అన్నారు. ఈ హింసాకాండలో ఎంతో మంది కార్మికులు చనిపోయారని, అదేవిధంగా అనేక మంది కార్మికులు గాయపడ్డారని, ఆకార్మికుల రక్త దర్పణం నుండి కార్మికుల ప్రాణత్యాగాల, ఐక్యత నుండి పుట్టిందే ఎర్ర జెండా మేడే అని అన్నారు. ఆ పోరాట ఫలితమే కార్మికులకు హక్కులు సిద్ధించాయని కొనియాడారు. కాని కేంద్ర బిజెపి ప్రభుత్వం 100 సంవత్సరాలకు పైగా కార్మికులు ఎన్నో పోరాటాలు



ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా తీసుకరావడం జరుగుతుందన్నరు. అంటే సామాన పనికి సమాన వేతనం అడిగే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు ఇలా చెప్పుకుంటూ పోతే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో పాటు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుందన్నరని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులందరు ఏకతాటిపైకి వచ్చి కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొంగల రామ చంద్రారెడ్డి, నాయకులు ఆదరి రమేష్, సుంచు కుమారస్వామి, సంజీవరెడ్డి, బోడ బాలరాజు, ఖమ్మంపల్లి కిషోను, గౌడ తిరుపతి, జగన్ పాల్గొన్నారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గంగపుత్రులు




**కాళేశ్వరం,మే1,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వర త్రివేణి సంగమంలో మే 15 నుండి 26 వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. అయితే ప్రతి పుష్కర సందర్భంగా గంగపుత్రులు నడిపే బోట్లను అధికారులు తమ స్వాధీనంలో ఉంచుకొనేవారు. ఈ సందర్భంగా జనం సాక్షితో గంగపుత్రులు తమ గోడు వెలిబుచ్చగా గంపెడాశతో గంగపుత్రులు అనే శీర్షికన జనంసాక్షిలో వార్త ప్రచురితమైంది. ఈ వార్త మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి వెళ్లగా తాజాగా కాళేశ్వరంలో పుష్కర పనులను సందర్శించిన మంత్రి బోట్ల సంఖ్యను పెంచి గంగపుత్రులకు పడవలు నడిపే అవకాశం కల్పించాలని అధికారులకు సూచించారు. దీంతో గంగ పుత్రులు జనంసాక్షికి మరియు మంత్రి శ్రీధర్‌బాబుకుతమకృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా వీరభద్రయ్య



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా పంచాయతీ అధికారిగా వీరభద్రయ్య గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. స్థానిక జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న నారాయణ రావు ఏప్రిల్ 30న పదవి విరమణ చేయగా, ఆయన స్థానంలో డివిజనల్ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న వీరభద్రయ్యకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు నూతన జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీరభద్రయ్య గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పంచాయతీలో శుభ్రత కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

### వాట్సప్‌లో అభ్యంతరకర

# పోస్టులు పెడితే కఠిన చర్యలు



**చెన్నూర్ ,మే 01 (జనంసాక్షి):** పట్టణంలోని స్థానిక పోలీస్ స్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ దేవేందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఒక వ్యక్తి పైన కుల, మత, పార్టీకి సంబంధించిన ఏ వర్గాన్ని అయినా కించపరుస్తూ వాట్సాప్ గ్రూపులో పోస్టులు పెట్టినట్లయితే పోస్టులు పెట్టిన వారిపై ,ఆ గ్రూపు అడ్మిన్ వెంటనే స్పందిస్తూ చర్యలు తీసుకొని ఎడల పోస్టులు పెట్టిన వారిపై గ్రూప్ అడ్మిన్ పై చర్యలు తప్పవని పత్రికా ముఖంగా ప్రజలకు తెలిపారు . అభ్యంతరకర పోస్టులకు పూర్తి బాధ్యత అడ్మిన్ వహించాల్సి ఉంటుందని అన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**భీమదేవరపల్లి 01మే(జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో తాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో గురువారం మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమావేసి ,తాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూసల సంపత్,తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షులు బోడరాజు,మైసస్వామి,శిఖ బాబు,మ్యాకల ఐలయ్య,నడిగోటి నరేష్,కుమారస్వామి,నల్లగొండ భాస్కర్, పౌలు సుధాకర్,పులి వెంకటయ్య,తునికి సుమన్,కొట్టే బాబు, రేణిగుంట్ల అశోక్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు




**బెల్లంపల్లి, మే 1, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో గురువారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడే వేడుకలను రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఐఎన్టీయూసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు, ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఐఎఫ్టీయూ నాయకులు, టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, అసంఘటిత రంగ కార్మికులు, ఎర్రజెండా ఎగురవేసి ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను ఎదురించాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘల నాయకులు, అసంఘటిత రంగ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టీబీజీకేస్ ఆధ్వర్యంలో మేడే సంబరాలు



**భూపాలపల్లి, మే 1 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి టీబీజీకేస్ కార్యాలయంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చికాగో నగరంలో 18 గంటల పని దినాన్ని 8గంటల పనికి మార్పు కోసం పోరాటాలు చేసి అమరులైన త్యాగాల ఫలితమే మనం మనం ఈ విధంగా ఉండడానికి కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సదానందం, సెంట్రల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ మధు, సురేష్, మల్లారెడ్డి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట. మే 1 (జనంసాక్షి) : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి జెడ్పీ ఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభను చాటారు. తాళ్ల పల్లి నికిత 530 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. బోరగాని మనస్విని 528, ఎండీ. చాందిని 527, బీరుచిత 521 తరువాతి స్థానాల్లో ఉన్నారు. దాదాపుగా పది మందికి పైగా 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఉన్న వసతులతోనే ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఇటుకాలపల్లి పాఠశాల నడుస్తుండటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రధానో పాధ్యాయురాలు పీరమాదేవి ఆధ్వర్యంలో అభినందించారు. పట్టుదలతో మరింత కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ శ్రీమతి పొన్నం మహేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు కిరణ్, సుధాకర్, రఘుపతి, వెంకటయ్య, పూర్వ విద్యార్థి మొదటి బ్యాచ్ టాఫర్ నాంపల్లి మురళీ ధర్, సీఆర్పీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా మేడే వేడుకలు

చెన్నారావుపేట, మే 1 (జనం సాక్షి): గ్రామాల్లో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. గురు వారం ఏఐటీయూసీ, బిఆర్‌టియు, సిపిఎం, సిపిఐ, ఏఐఎఫ్‌టు యున్యూ, సిఐటియు ఆధ్వర్యంలో చెన్నారావుపేట, ఉప్పరపల్లి, లింగాపురం, కోనాపురం, చిన్న గురజాల, పాపయ్యపేట, లింగగిరి, లింగాపురం, అమీనాబాద్ తదితర గ్రామాలలో జెండాలను ఎగురవేశారు.



మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీ నాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, అమ్మ రాజేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి, జన్ను రమేష్, సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, బండారి సత్యం, వల్లెపు సారయ్య, ఎదురబోయిన సాంబయ్య, ఏఐఎఫ్ టి యు న్యూ మిల్ హమాలి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రహీం, ప్రధాన కార్యదర్శి గణేష్, కదారి సాయిలు, నాగేంద్ర చారి, మేడి సాంబయ్య, మంగళగిరి సదయ్య, నాంపల్లి రాజు, కర్ణాకర్, శీలం రాజు, భాస్కర్, మోతిలాల్, మరాఠి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ద్వాదశ వార్షికోత్సవం



శాయంపేట, మే 1 (జనంసాక్షి): శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శివ మార్కండేయ స్వామి 12వ, వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఆలయాన్ని 12 సంవత్సరాల క్రితం నెలకొల్పినట్లు ప్రధాన అర్చకులు గణేష్ తెలిపారు. గురువారం రోజు శివాలయం, శ్రీదేవి, భూదేవి, శివ మార్కండేయ ఆలయాలకు ధూప దీప నైవేద్యాలు సమర్పించినట్లు తెలిపారు. బుధవారం రోజు అంకురార్పణ చేసినట్లు తెలిపారు. గురువారం గణపతి పూజ, రక్షాబంధనం ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వామివార్లకు శ్రీ చక్ర అబ్జయ రాధ మండలం, మూలమంత్రం, ధ్వజారోహణం చేసినట్లు తెలిపారు. శుక్రవారం రెండవ తేదీ, అభిషేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా గణేష్ కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, రాష్ట్ర కార్మికుల మినిమం వేజెస్ అడ్వైజరీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

వరంగల్ ప్రతినిధి, మే 1(జనంసాక్షి): వేసవి ఉచిత క్రీడా శిబిరాలను చిన్నారులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను జిల్లా కేంద్రంలోని ఓ సిటీ స్టేడియ oలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు తమకు నచ్చిన క్రీడ అంశాన్ని ఎంపిక చేసుకొని అందులో రాణించాలన్నారు. మే 1నుండి జూన్ 6 వరకు జరిగే వివిధ క్రీడా అంశాల్లో కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పర్యవేక్ష ణలో మెలకువలు నేర్చు కొని ఆటలో రాణించాలన్నారు. అనంతరం శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 10 గ్రామీణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నేటి నుంచి నిర్వహి స్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడా శిక్షణలతో పాటుగా అర్బన్ (పట్టణ) ప్రాంతాలకు సంబంధించిన పిల్లలను కూడా క్రీడారంగంలో ప్రవేశం కల్పిం చి అటు శారీరకంగా ఇటు మానసికంగా ధృఢంగా ఉండేలా తయారు కావాలనే ఉద్దేశతో స్థానిక ఓ సిటీ స్టేడియంలో ఒలంపిక్‌లో గుర్తింపు ఉన్న ఖోఖో, క్రికెట్ ,జూడో క్రీడా అంశాల్లో కోచ్‌లు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో పాల్గొనే విధ ంగా ప్రోత్సహించాలని,



క్రీడల ద్వారా కలిగే ప్రయోజనాలు , ఉద్యోగ అవకా శాలు పొందవచ్చని కలెక్టర్ అన్నారు. వేసవి సెలవులలో ఉన్న సమయాన్ని సక్రమమైన ప్రణాళికతో క్రీడలలో చేరాలన్నారు. ఈ సందర్భంగా అర్బన్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల శిక్షకులకు క్రీడా సామగ్రిని జిల్లా కలెక్టర్ చేతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా యువ జన క్రీడల అధికారి సత్య వాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్ అసోసి యేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్,ఓయాసిస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పరంజ్యోతి , జెఎన్టియు స్పోర్ట్స్ బోర్డ్ కన్వీనర్ దిలీప్ జిల్లా కిక్ బాక్సి ంగ్ అసోసియేషన్ సెక్రటరీ సంజీవ్ , క్రీడాకారులు తల్లిదండ్రులు వాకర్స్ పాల్గొన్నారు.

# కులగణనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం

- పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి

జనగామ ప్రతినిధి, మే 01(జనంసాక్షి): జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు చాలా కాలంగా డిమాండ్ చేయగా ఎట్టకేలకు ఇవాళ జరిగిన క్యాబినెట్ భేటీలో కాంగ్రెస్ డిమాండ్ కు మోదీ ఓకే చెప్పిందన్నారు. దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగనణకు అంగీకారం తెలిపిందని కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 2025లో జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ చేసిన డిమాండ్ తో కేంద్రం నిర్ణయించింది .క్యాబినెట్ భేటీ అనంతరం



కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ మేరకు సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ నిర్ణయంతో 94 ఏళ్ళ తర్వాత దేశవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఇదొక చారిత్రాత్మక నిర్ణయమనే చెప్పాలి. 1931 లో కులగణన తర్వాత 2011 దాకా కులగణన జరగలేదు. 2011లో సామాజిక ఆర్థిక కులగణన చేపట్టినప్పటికీ అది పూర్తిస్థాయి కులగణన కాదని విమర్శలున్నాయి. ఈ సర్వేలో సమగ్ర కులజాబితా వెల్లడించలేదని విమర్శలున్నాయన్నారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన పట్ల రాహుల్ గాంధీ,సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, జిల్లా సందీప్, మాజీ ఎంపీటీసీ నీల రమేష్, హరి క్రిష్ణ, మ్యాకల రమేష్, అఖిల్ మాల, యూత్ కాంగ్రెస్ జనగామ మండల ఉపాధ్యక్షులు బక్క ప్రవర్ధన్,అజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం రాశులు

కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి
జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు రైతుల వేడుకోలు



చెన్నారావుపేట, మే 1 (జనంసాక్షి): అకాల వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అరబోసుకున్న ధాన్యం రాశులు తడిసిపోయాయి. గురువారం ఉదయం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. దీంతో చెన్నారా వుపేట, తిమ్మరాయిని పహాడ్, కోనాపురం, ఉప్పరపల్లి, అమీనాబాద్, ఎల్లాయ గూడెం తదితర గ్రామాలలోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అరబోసుకున్న ధాన్యం రాశులు తడిసిపోయాయి. దీంతో చేతికి అంది వచ్చిన పంటలు అకాల వర్షంతో తమ కళ్లెదుటే తడిసిపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరిపడా పరదాలు అందుబాటులో ఉంచాలని ధాన్యం కొను గోళ్లను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్, నర్సంపేట ఆర్డీఓలను రైతులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ధరావత్ రమేష్, జాటోతు సేవియా, బాదావత్ లచ్చిరం, సురేష్, కొండవీటి ప్రదీప్ కుమార్, రెడ్డి మాస్ కిషోర్, భూక్య బాలు, జాటోత్ సమ్మయ్య, పంతులు, లచ్చిరాం, నవీన్, ధారవత్ దస్రు, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో గాలి వాన భీభత్సవం



మల్హర్, మే 01(జనంసాక్షి): భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్ర పరిదిలోని పలు గ్రామాలలో బుధవారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులు భీబత్సం సృష్టించాయి. రైతులకు అపార నష్టం కలిగి ంచాయి. మామిడి కాయలు గాలికి నేలరాలయి. తాడిచర్ల గ్రామానికి చెందిన ఆకుల ఓదెలు మామిడి తోటలో గాలి వానకు మామిడి కాయలు అన్ని నెలరాలి నాయి అని తెలిపారు. చేతికి వచ్చిన వరి పంట తడిచి ముద్దాయినాది. పెద్ద వృక్షములు కరెంట్ తీగల మీద పడి కరెంట్ సప్లై నిలిచిపోయింది. పలు గ్రామాలలో ఇంటి పై రేకులు గాలికి లేచిపోయినాయి. రైతులకు గాలి వాన బారి నష్టం కలిగించింది. రైతులకు జరిగిన నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరుచున్నారు.



# కార్మికుల పక్షాన పోరాడేది యర్రజెండా

**- సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే**

**బచ్చన్నపేట మే 1(జనంసాక్షి):** కార్మికుల పక్షాన పేద ప్రజల పక్షాన పోరా డేది ఎర్ర జెండా అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ సిఐటియు మండల కార్యదర్శి అన్నెబోయిన రాజు అన్నారు. బుధవారం మే డే సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు అమెరికా దేశంలో చికాక్ నగరంలో 18 పని గంటలకు వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంగా పాసవిక ప్రభుత్వం కార్మికులపై పాల్పులు జరిపి వేలాది మంది కార్మికులను పట్టణ పెట్టుకుందని అన్నారు. అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో రోజుకు 18 గంటల పని వేళలు మార్చి ఎనిమిది గంటల పని దినాలు పోరాడి సాధించుకున్నారని కానీ నేడు దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 రకాల కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు రకాల లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించి వేస్తుందని అలాగే రైతులను అనుగదొక్కే రైతులపై నల్ల చట్టాలు తీసుకువచ్చి ప్రజలపై ధరలబారాలు మోపుతూ అనేక ఇబ్బందుల గురి చేస్తుందని కనీస వేతనాలు అమలు చేయకుండా దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు గుడిగం చేస్తుందని ఈ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా మే డే అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో పెద్ద




ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు రావుల రవీందర్ రెడ్డి. మనలాపురం ఎల్లయ్య. బైరగుని బలరాములు. బండ కింద బాల నారాయణ. పర్వతం నర్సింలు.పూజ ఎల్లయ్య. తాడెం రాములు.కొండ ఈదమ్మ.మన్నే లక్ష్మి. కల్పన. రామగుల్లా అశోక్. కంత్రి ఐలయ్య. మనోహర్. బోదాసు సుధాకర్. గంగారమైన సమ్మయ్య.బుర్రి సుధాకర్.గంధ మల్ల నరసింహస్వామి. కడకంచి బాలరాజు. గంగరమైన బుచ్చమ్మ. నీళ్ల హంసమ్మ.కొమ్ము శిరీష. బా శెట్టి శోభ. గంగారమైన హరిస్వర్ణ. సుంచు కవిత తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.89 వేల ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, మే 1 (జనంసాక్షి):** మృతుడి కుటుంబానికి రూ.89 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గండ్లపల్లి అశోక్ అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఉద్యోగ వ్యాపార వ్యవసాయ దారుల వాట్స్ అప్ గ్రూప్ సభ్యులు గ్రామ ప్రజలందరి సహకారంతో రూ.89 వేలను సేకరించారు. దాతల సహకారంతో సేకరించిన డబ్బులను గురువారం గుండ్లపల్లి అశోక్ కుటుంబ సభ్యులకు అందించినట్లు గ్రూప్ అడ్మిన్ ప్రభుత్వ ఉపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. ప్రతిసారి గ్రామంలో పేద వారికి ఎలాంటి ఆపద వచ్చినప్పుడల్లా గ్రూప్ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. గుండ్లపల్లి అశోక్ మృతికి చింతిస్తూ అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం దాతల ద్వారా సేకరించిన డబ్బులను కొంత మొత్తాన్ని కుటుంబ ఖర్చులకు, మరికొంత అతని కుమారుడి విద్యా అవసరాలకు డిపాజిట్ చేయడం జరిగిందని ఈ సహకారంలో మొదటి నుండి ముందుపడి నడిపించిన మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, ఊడుగుల సాంబయ్యల కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మాటూరి కొమురయ్య,



అశోక్ తల్లి తండ్రులు నర్సయ్య, శ్యామక్క, అన్నమ్ములు బిక్షపతి, శ్రీను, ఊడుల శ్రీనివాస్( కేర్ హాస్పిటల్),గుండ్లపల్లి రమేష్, దొమ్మటి కార్తీక్, గుండ్లపల్లి పెద్ద విజేందర్, గుండ్లపల్లి చిన్న మడ్డి కుమారస్వామి, గుండ్లపల్లి వెంకన్న, గునిగంటి రమేష్, గుండ్లపల్లి రాములు, ఊడుగుల ఐలయ్య, ఆకుల సుమన్, కందుల ఐలయ్యలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేయాలి ఉద్యోగుల హక్కులను కాపాడాలి



టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

**మహబూబాబాద్‌బ్యూరో,మే 01(జనంసాక్షి):** 139 వ మేడే దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా ఆఫీస్ వద్ద ఘనంగా నిర్వహించారు. టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె ప్రేమ్ కుమార్ ఉద్యమ పతాకావిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఒప్పందలాలలో భాగంగా పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారని, పిఎఫ్‌ఆర్డిఏ చట్టాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. పెన్షన్ ఉద్యోగుల హక్కని సుప్రీం కోర్టు తీర్పిచ్చిందని కావున సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ అన్నారు.యాకూబ్ మాట్లాడుతూ ఆనాడు పెట్టుబడి దారులకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న కార్మికుల, ఉద్యోగుల హక్కులను నేటి ప్రభుత్వాలు కాలరా స్తున్నా యని అన్నారు. నేటి కార్పొరేట్ అధినేతలు ఉద్యోగులను వారంతం సెలవులు లేకుండా వారంలో 70 గంటలు పని చేయాలని అనడం మనుషుల వ్యక్తిగత జీవితాలను శాశించడమే అన్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వాలు, కార్పొరేట్ అధినేతలు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికులకు నష్టం కలిగించే కార్మిక చట్టాలను రద్దు చేయాలన్నారు. మండలాల బాధ్యులు ఎం కుమార్, కె రాజశేఖర్, ఎం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు కె శ్రీనివాస్, మైసయ్య, లక్ష్మయ్య, శ్రీదేవి, సోమేశ్వర్, వీరభద్రం, రమ్య, యు శ్రీనివాస్, భరత్ కుమార్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కులగణన చారిత్రాత్మక నిర్ణయం



**సారంగాపూర్ మే 1(జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్త కుల గణన చేపడతానని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని సారంగాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కాల్వ నరేష్ అన్నారు. మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి కాంగ్రెస్ సర్కార్ కులగణన చేపట్టలేదని, ప్రస్తుతం కుల, జనగణనతో బీసీలకు, అణ గారిన వర్గాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ చేపడుతున్న నిర్ణయాలతో పేద ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ గౌడ్ సాహెబ్ రావు, విలాస్,చెన్న రాజేశ్వర్,వీరయ్య, సాగర్ రెడ్డి,నారాయణ, భూమా రెడ్డి,సాధు రామ్ రెడ్డి,తిరుమల చారి, రంజిత్, శేఖర్, నవీన్ యాదవ్,లింగ రెడ్డి, రమణయ్య, లక్ష్మణ్, భీమా లింగం, మహేష్ రెడ్డి,నర్సయ్య,నారాయణ, నారాయణ రెడ్డి, భూమేష్,మహేష్,శివరాం,సురేష్, గోకుల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఅథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరంబి



**పెద్దవంగర మే 01(జనంసాక్షి):** మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు జిల్లా క్రీడా అధికారి ఆదేశానుసారం మండల అధికారి బుదారపు శ్రీనివాస్, ప్రారంభించినారనీ శిక్షణ శిబిరం నిర్వహించే స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కంచర్ల ప్రభాకర్, తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఇవో మాట్లాడుతూ క్రీడాకారులు మీరు క్రీడలలో మంచి మెలుకువలు నేర్చుకొని మన మండలం కి పేరు తేవాలని కోరారు. మీకు ఈ శిక్షణలో శారీరా దారుఢ్యాం పెరుగుతుంది అదేవిధంగా వేరే వ్యాపకాలకు అలవాటు పడకుండా ఉంటుంది అని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంఇంచార్జి హెడ్ మాస్టర్‌రాజలింగం,సదయ్య, తక్కిపాషా హైమ, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలకు అండగా బిఆర్ఎస్

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**తొర్రూరు , మే 1 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం గోపాలగిరి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు యనమల సారయ్య ఇటీవల వడదెబ్బతో మరణించగా, ఈ రోజు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోరూర్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, చర్లపాలెం మాజీ ఎంపీటీసీ లిధర్మారపు కిరణ్,లి గోపాలగిరి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాయిశెట్టి వెంకన్న ,ధర్మారావు యాకూబ్ ,పెరటి మురళి, కృష్ణారెడ్డి, జినుగా అనంతరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లిలేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,మండల పార్టీ యూత్ నాయకులు ఎల్లస్వామి, జాటోత్ అనిల్, చందు లక్ష్మణ్, రాజేష్, నేతవత్ శ్రీధర్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, మే 01(జనంసాక్షి):** మండలంలోనిటి ఎస్ కే తండాకు చెందిన భూక్య సక్కుబాయి రెండు రోజుల క్రితం పాము కాటుతో మృతి చెందగా, గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు గ్రామాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్చం ఉంచి సంతావం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు, అయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, నల్ల నాగిరెడ్డి, పుస్కూరి శ్రీనివాసరావు, దారావత్ బాలూనాయక్, తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన : కోడూరు

**బచ్చన్నపేట మే 1 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన ఉప్పల లత లింగారెడ్డి కూతురు వినీషా(అలేఖ్య) పూర్ణచందర్ గార్ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుకగా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్ . ఈ కార్యక్రమంలో వంచ వెంకటరెడ్డి. నరసింహారెడ్డి. కందుకూరి కనకరాజు. ఉమ్మెత్తల సంతోష్ రెడ్డి.పిట్టల వెంకటేష్. కర్రె సంపత్ పాల్గొన్నారు.

## శ్రామికశక్తి అవార్డులు పొందిన

# ఘనపూర్ విద్యుత్ ఉద్యోగులు



**స్టేషన్ ఘన్పూర్, మే 01 (జనంసాక్షి) :** మేడే కార్మికుల రోజు సందర్భంగా హైదారాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున గురువారం రవీంద్ర భారతిలో ఐఎన్టియూసి 327విద్యుత్ ఉద్యోగు లు సంవత్సర కాలంలో కనబర్చిన ప్రతిభను, నైపుణ్య తను గుర్తించి స్టేషన్ ఘన్పూర్ విద్యుత్ ఉద్యోగులకు మాజీ పీసిసి అధ్యక్షు హనుమంతరావు, రాష్ట్ర లేబర్ సెల్ అధ్యక్షుడు ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా శ్రామికశక్తి అవార్డులతో సత్కరించింది.శ్రామికషక్తి అవార్డు అందుకున్న వారిలో స్టేషన్ ఘనపూర్ విద్యుత్ ఉద్యోగులు 327యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఒడ్డేపల్లి యాదగిరి,కార్యదర్శి బోసాని రాజ్ కుమార్,సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ మొహమ్మద్ ఫయాజ్, కోశాధికారి గబ్బెట సుధాకర్, సీనియర్ నాయకులు లైన్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్, లైన్మెన్ వాసం శ్రీధర్ ఉన్నారు.ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఉద్యోగులు తమ శ్రమ ను గుర్తించి సత్కరించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 327యూనియన్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ నీలం ఐలేశ్,రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ చెట్టిపల్లి నరేందర్ రెడ్డి,జిల్లా సీనియర్ వర్కింగ్ ప్రసిడెం ట్ బాతోజు వీరాంజనేయులు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మికుల దినోత్సవం మేడే ను

# నిర్వహించిన్న ఎంసిపిఐయు పార్టీ




**మహబూబాబాద్ ప్రతినిధి, మే 01 (జనంసాక్షి) :**గూడూరు మండల కేంద్రంలో ఎంసిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో 140వ కార్మికుల దినోత్సవం మేడే ను ఘనంగా నిర్వహించడం జరిగింది.మేడే దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ లాలు జెండా ఆవిష్కరించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంసిపి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.ఐ.సి.టీ.యు రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ.దేశంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేస్తున్న ఆసంకటిత కార్మికులకు ఉపాధి హామీ వ్యవసాయ కార్మికులు 65 సంవత్సరాల లోపు మరణించిన వారికి రెండు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పరకాల స్వామి ఎల్లయ్య చిలకమ్మా సాంబయ్య సంజీవ పాల్గొన్నారు.

## ఓసీత్రిలో మేడే వేడుకలు జరుపుకున్న కార్మికులు



**గణపురం, మే 01 (జనంసాక్షి):** గణపురం మండలం పరశురాంపల్లి గ్రామ పరిధిలో సింగరేణి ఓసీ త్రి ఏర్పడి ఐదు సంవత్సరాలు అ యి నందున ఓసీ లో పనిచేసే ప్రైవేట్ కార్మికులు నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్. అధ్యక్షులు మాచర్ల కనకయ్య ముదిరాజ్ ఆధ్వ ర్యంలో గురువారం యూనియన్ నాయకులు దిడ్డి బాలకృష్ణ పటేల్ బుర్ర శంకర్ గౌడ్ మొదటి సారి (మేడే) పురస్కరించుకొని కార్మికులు ఉత్సాహంగా జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఓసీత్రిలో నూత నంగా ఏర్పడిన యూనియన్ కార్యవర్గం, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేం లేదు బానిస సంకెళ్లు తప్ప

**– ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం,**




**నర్సంపేట. మే 1 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలో ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో 139వ మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగినది. గురువారం ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేష్ మాట్లాడుతూ ఇండస్ట్రీల లో పనిచేయుచున్న కార్మికులు ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగరవేసి చికాగో అమరవీరులకు జోహార్‌లు, మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అంటు కార్మికులు నినదించటం జరిగినది. ఆయన అన్నారు. మే 1వ తేదీన 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం చికాగో కార్మిక అమరవీరులు తమ సాహసాలతో త్యాగాలతో ఎగుర వేసిన పోరాట పతాకాన్ని ఎత్తి పడదాంకార్మిక హక్కుల పై ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థల దాడులను పాలకవర్గాల దాడులను ప్రతి ఘతీద్దాందేశంలో కార్మిక హక్కుల పైన వ్యవసాయం రైతు జీవనం పైన ప్రజల హక్కుల పైన నిషేదాలు చట్టాలను చేస్తూ దాడులను సాగించు తున్న పాలకులకు వ్యతిరేకంగా సమైక్య పోరాటం పతాకాన్ని ఎగుర వేద్దాం అన్నారు. ఫాసిస్ట్ తరహా పాలన ను నెలకొల్ప చూస్తూ ప్రజల మధ్య విద్వేషాలను వ్యాప్తి చేయడానికి మతోన్మాద వాతావరణాన్ని పెంపొందించటానికి పూనుకున్న పాలకులకు వ్యతిరేకంగా సమైక్య కార్మికోద్యమ పథకాన్ని ఎత్తిపడదాం, అనీ కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రజా సంఘాల నాయకులు కళాకారులు ఈర్ల పైడి, ఎల్లన్న, రామ్ చందర్, భూమా అశోక్ , యాకన్న, రోట్టి శ్రీను, మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, రమేష్, గడ్డం శీను, పోషాలు, పుల్లన్న, బొల్లి శ్రీను, లక్ష్మన్న, చందర్, బాస రాజేందర్, మొగిలి, రవి, లచ్చి బాబు, గాదం రవి, రాజు, స్వామి, ఈర్ల రాజు, బద్రు, పరమేష్, వీరన్న రాజు, రవి, రమేష్, లింగన్న, చంద్రమౌళి, బాబు, రాములు, కిషన్, దేవన్న, యాకయ్య, రాధిక, రాజ్ కుమార్ సతీష్, చిరంజీవి, శివరాత్రి కుమార్, ఎల్ కంటి కుమార్, స్వామి, గణేష్, రహీం, చిరంజీవి, శ్రీనివాస్, బాబన్న, రమేష్ బాలరాజు, కళ్లెపు ప్రసాద్ యిట్టబోయిన రవి, రవి, రంజిత్, రాజు, సూరయ్య, సాంబయ్య, పూల్ సింగ్, చింత దేవేందర్, సోడా రంజిత్ కుమార్, ప్రశాంత్, రాజు, యువజన సంఘం నాయకులు, శ్రీరాముల ప్రశాంత్, రాజేష్, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును

## అందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్‌లి

**పర్వతగిరి,మే 1,(జనంసాక్షి):** గురువారం రోజు పర్వతగిరి మండలంలోని రావూరు గ్రామం గూగు లోతు తండకు చెందిన అనితకు వారి ఇంటి వద్దకే వెళ్లి చెక్కును కుటుంబానికి అందించిన శ్రీనివాస్ నాయక్.ఈ ప్రజా ప్రభుత్వం తమ నాయకుడు శాసనసభ్యుడు కే.ఆర్ నాగరాజు నాయకత్వంలో విద్యా, వైద్య కోసం పెద్దపెట వేస్తున్నారని శ్రీనివాస్ కి తెలిపారు. మండలంలోని అనేకమంది పేదరికంతో ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకునే స్తోమత లేక అనేక రకాలుగా ప్రైవేటు హాస్పిటల్ తిరిగి అప్పుల పాలవుతున్న పేదలకు నేనున్నానంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరయ్యే విధంగా తమ నాయకుడు ముందు వరుసలో ఉండి పనిచేస్తున్నాడని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజల దగ్గరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దళారీ వ్యవస్థ లేకుండా మా నాయకులు,గాని మా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాని,ఎవరైతే అర్హులు ఐ ఉంటారో వారికి ప్రజా ప్రభుత్వం వచ్చే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సైనికులు పనిచేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ కి తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మోత్యతండ, రావూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆబర్ల రవి,రవి, మాజీ సర్పంచ్ రమేష్,కందికట్ల భాస్కర్,గుగులోతు రవి, కాంగ్రెస్ పార్టీ ఇతర కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# నూతన పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించండి




**వరంగల్ ఎంజీఎం, మే 1 (జనంసాక్షి):** నూతన పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని నగర్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం జెమిని టాకీస్ జంక్షన్ నుండి టువేల్ వెంట్స్ వరకు ఏర్పాటు చేయనున్న నీటి సరఫరా పైపులను పోతన డంప్ యార్డ్ లో పరిశీలిం చి వేగవంతం గా పూర్తి చేయుటకు మేయర్ తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లా డుతూ జెమిని టాకీస్ నుండి 12 మోరీ ల వరకు పాత పైప్ లైన్ ఉండడం వల్ల తరచుగా లీకేజీ లు ఏర్పడి నీటి వృథా తో పాటు ప్రజలు సమస్యలు ఎదుర్కొం టున్నందున దాని స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి శాంక్షన్ అయి టెండరు పూర్తి అయినం దున వెంటనే పనులను ప్రారంభించాలని, గతం లో పెరుకవాడ బీరన్న కుంట రిజర్వాయర్ లకు అత్యవసర పరిస్థితుల్లో నీటిని సరఫరా చేయవచ్చునని, అదేవిధం గా 60 ఏంఎల్‌డి నీటిని అవసరం మేరకు నీటిని మళ్లింపుచేయడానికి అవకాశం ఉంటుందని గాయత్రి కాలనీ వాటర్ ట్యాంక్ కు కూడా ఈ పైప్ లైన్ ద్వారా నే నీటిని సరఫరా చేయడం జరుగుతుందని ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి వేగవంతంగా పైపు నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేయాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ రవికుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ పాల్గొన్నారు.

## శివుని పల్లి హెచ్‌ఎంకి సన్మానం



**స్టేషన్ ఘన్పూర్, మే 01 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివుని పెల్లి ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి ఫలి తాల్లో విద్యార్థిని, విద్యార్థులు 100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా హెచ్ఎం కే.రమేష్ ను, ఉపాధ్యాయులను స్టేషన్ ఘన్పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 49 మంది విద్యా ఓర్థులు పరీక్షలు రాయ గా అందరూ ఉత్తీర్ణు లయ్యారు. మూడేళ్ల తర్వాత ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం అని లైన్స్ క్లబ్ బాధ్యులు పేర్కొన్నారు. స్కూల్ టాపర్‌గా నిలిచిన బి అక్షిత 525, కే రమ్యశ్రీ 525, ఎండి హసీనా 518, కే స్పందన 517 మార్కులు సాధించడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు అంబటి కిషన్ రాజు, ఆమంచి మధు, దుస్స నరేష్, ఉపాధ్యాయులు కే ప్రవీణ్ కుమార్, ఎస్ శ్రీకాంత్, గాజుల రవి, టి శ్రీనాథ్, శ్రీలక్ష్మీ ప్రసాద్, రాధాకృష్ణ, ఎం యాదగిరి, శర్మ, కే రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంలో ఆవు మృతి

పాలకుర్తి,మే 01(జనంసాక్షి) మండలంలోని విస్నూరు గ్రామ రైతు ఐలేని సమ్మయ్య చెందిన ఆవు గురువారం విద్యుదా ఘాతానికి మృతి చెందినట్లు బాదిత రైతు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతు సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ భావి వద్ద ఆవు గడ్డి మేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్కు ప్రమాదావశాత్తు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. అవు మృతి చెందడంతో రూ.60 వేలు నష్టం వాటిల్లిందని తెలిపారు. అవు మృతి చెందడంతో ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా ముగిసిన అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్

**కాళేశ్వరం ,మే 01,( జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రజా భరోసా వాలీబాల్ క్రీడలు పలిమెల మండల కేంద్రంలో గురువారం ఘనంగా ముగిసాయి. ఈ క్రీడా పోటీల్లో చత్తీస్గఢ్, బీజాపూర్, మహారాష్ట్ర, గడ్చిరోలి, క్రీడాకారులతోపాటు ములుగు, భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు పాల్గొనగా ములుగు జిల్లా పస్రా మండలం రంగాపూర్ జట్టు విజేతగా నిలిచింది. మహదేవ్పూర్ మండలం అంబటిపల్లి జట్టు విజేతగా రన్నరప్ గా నిలవగా, మూడవ స్థానం లో భూపాలపల్లి జట్టు నిలవగా, మహారాష్ట్ర గచ్చిరోలి జిల్లా గుమ్మలకొండ జట్టు కన్సోలేషన్ బహుమతి గెలుపొందింది . విజేతలుగా నిలిచిన జట్లకు నిలిచిన జట్లకు ట్రోఫీలు, మెడల్స్, మెమొంటోలతో పాటు నగదు బహుమతిని ఎస్పీ కిరణ్ ఖరే అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు సక్సెస్ కృషి చేసిన పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు.క్రీడల వల్ల యువతలో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం, ఏకాగ్రత పెరుగుతుందని, అటవీ గ్రామాల్లో ఉన్న యువత ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడలు ఉపయోగపడతాయని, క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని, ఓటమి నుంచి పాఠాలు




నేర్చుకోవాలని, క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. అంతకు ముందు పలిమెల మండలంలోని వివిధ గ్రామాల యువతకు ఎస్పీ వాలీబాల్ కిట్ లను అందించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, లు రమేష్, మహేంద్ర కుమార్, తమాషా రెడ్డి, వాలీబాల్ మ్యాచ్ రేఫరిలు వెంకటేశ్వర్లు, హనుమంతు, శేఖర్, నవీన్ పోలీసు సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో అరటి తోట దగ్ధం



**చిట్యాల, మే 1 (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు గాజె సురేష్ ఎకరం నర అరటి తోట దగ్ధమైన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన వేల్పుల రజిత ఎకరం నర వ్యవసాయ భూమిలో గాజ సురేష్ అనే కౌలు రైతు అరటి తోటను నాటారు. పంట చేతికి అందే సమయంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంబంధించి అరటి తోట పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటనలో సుమారు రూ 3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు సురేష్ విలపిస్తూ చెప్పారు. ప్రభుత్వం తన పరిస్థితిని ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని రైతు సురేష్ కోరారు.

## గిరిజన హక్కుల సాధనకై జూన్ 1న ఛలో ఖమ్మం నంగారా భేరి పిలుపు

**మహబూబాబాద్ ప్రతినిధి, మే 1 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రలో జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన హక్కుల సాధనకై జూన్ 1, 2025 న చలో ఖమ్మం కార్యక్రమం నిర్వహించాలని గోర్ బోలి లిపిని కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి ఎస్టీ ల 10శాతం రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి ఎస్టీ ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5శాతం నుండి 14శాతం పెంచాలి గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి మరియు లావణి భూములకు పట్టాలు ఇవ్వాలి ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ .18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100శాతం శాతం రిజర్వేషన్ అమలు చేయాలి మైదాన ప్రాంతంలో ఎస్టీ (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి నూతనంగా ఏర్పాటైన ఎస్టీ తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి ఎస్టీ ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి.ఎస్టి ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి.ఎస్టి ల పెండింగ్ లో



ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి.నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి.ఈ కార్యక్రమంలో జాతీయ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ పవార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ మరియు సురేష్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ రాష్ట్ర నాయకులు పాండు నాయక్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్ రాష్ట్ర నాయకులు అజ్మీర సమ్మయ్య నాయక్ బోడా రమేష్ నాయక్ దశరథ్ నాయక్ వీరు నాయక్, రాజ్ కుమార్ నాయక్ గోపాల్ నాయక్ రవీందర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలకు అన్ని ఏర్పాట్లు చేయండి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద..




**వరంగల్ ప్రతినిధి, మే 1(జనంసాక్షి):** ప్రభుత్వ ఆదేశం మేరకు జిల్లాలో మే 5 నుండి 20 వరకు పక్షం రోజులపాటు వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో వేసవి శిబిరాల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ శిబిరాల నిర్వహణ కొరకు జిల్లాలోని 50 పాఠశాలలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి శిబిరంలో 100 మంది విద్యార్థులకు శిక్షణ అందిం చాలని, ఉపాధ్యాయులు, వాలంటీర్ల ద్వారా గ్రామ పంచాయతీల వారీగా శిబిరాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, గ్రాడ్యుయేట్ ఉపాధ్యా యులు శిబిరాలకు నాయకత్వం వహించాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు విద్యలో ఏకాగ్రత పెంపొందుతుందని తెలి పారు. ప్రభు ఒత్వం శిబిరాల నిర్వహణకు నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే శిబిరాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. సర్పంచ్లు, కార్యదర్శి, ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ఎక్కువ మంది పిల్లలు హాజరయ్యేలా చూడాల న్నారు. ఈ శిబిరాల్లో యోగ, మెడిటేషన్, వాలీబాల్, కబ్బడి, స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథ్స్, టెన్నిస్, క్రికెట్, చిత్రలేఖనం, సంగీతం తదితర వాటిలో శిక్షణ ఉంటుందన్నారు. వేసవి శిబిరాల్లో పీఈటీలు, పీటీలది ఎక్కువ బాధ్యత ఉంటుందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత వెలికితీసేందుకు ఈ శిబిరాలు దోహదపడతాయన్నారు. గ్రామాల్లో వీటిపై అవగాహన కల్పించి విజయ వంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్,ప్రధానోపాధ్యాయులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనగణన కులగణన చేపట్టుతామన్న నిర్ణయం ఒక వరం



**ఖానాపూర్ రూరల్ 1 మే (జనంసాక్షి):** జనగణన కులగణన చేపట్టుతామన్న నిర్ణయం ఒక వరంఅని ఖానాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్ అన్నారు.గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత కార్యక్రమం లో భాగంగా మాట్లాడుతూ 30 న జరిగిన కేబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణన ప్రక్రియ ను వేగవంతం చేసి పూర్తి చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ను స్వాగతిస్తున్నట్లు పుప్పాల ఉపేందర్ అన్నారు. జనగణన కులగణన ప్రక్రియ ను స్వీకరిస్తూ ప్రతి ఒక్కరూ దీని గురించి చర్చించు కోవాలని భారత దేశ చట్టంలో ఇది ఒక అత్యంత చారితాత్మక విజయం అని ఆయన అన్నారు. ,కుల సంఘాలు మద్దతుగా నిలిచి భారత ప్రభుత్వ చట్టానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేం దర్, పట్టణ బీజేపీ అధ్యక్షుడు కీర్తి మనోజ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ టేకు ప్రకాష్,బిజపి నాయకులు అనిల్ రావ్,రవీందర్ రెడ్డి,బొప్పారపు సత్యవతి,లింబద్రి, రవి, వరుణ్, పవన్,పోశెట్టి,వెంకటరాములు,రాజేందర్,శ్రీకాంత్,నాగరాజు,శాంత్,సుమంత్, మహేష్,చిన్న రెడ్డి,నారాయణ, నర్సయ్య,పాల్గొన్నారు.

## బూరుగు రవి గౌడ్‌కు ఘనంగా సన్మానం



**స్టేషన్ ఘన్పూర్, మే 01 (జనంసాక్షి) :**జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లోతెలంగాణప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యం తో రాగ సుధా జానపద సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వ ర్యంలో పల్లె పాటల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత జనగామ జిల్లా పెద్దలు గడ్డం సమ్మయ్య, ఉస్మానియా జెఎసి దరువు అంజన్న చేతుల మీదుగా మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన కవి,గాయకుడు బూరుగు రవి గౌడు ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి సభ అధ్యక్షుడుగా గజ్వెల్లి ప్రతాప్, ముఖ్య అతిథులుగా ,టిఎస్ఎస్ జనగామ జిల్లా అధ్య క్షుడు గట్ట గళ్ళ సంజీవ, నక్క సురేష్,చెరసంజనగామ జిల్లా అధ్యక్షుడు జి కృష్ణ,రేలారే విజయ్, కవి గాయకు డు సోమేశ్వర చారి, డప్పు నరేష్, నరసింహ చారి, సాయి కిరణ్, చారి, డోలక్ అశోక్, కళాకారులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు

## లేదని దంపతుల ఆవేదన

**నర్సింహులపేట,మే 01, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా వ్యవహరించి జాబితా నుంచి తన పేరు తొలగించారని నర్సింహులపేట మండలంలోని నరసింహపురం బంజారకు చెందిన బుడిగ ఉపేంద్ర- లక్ష్మీనారాయణ దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం మండలంలోని నరసింహపురం బంజారలో మీడియా ముఖంగా తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమది చిన్న రేకుల ఇల్లు అని, తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని అధికారులను, ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ను వేడుకుంటున్నారు. గాలివాన వస్తే రేకులు ఎగిరిపోతున్నాయని, తమపై దయతలచి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుతున్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

## చలపర్తి న్యూ ముబారక్ రైస్ మిల్లులో ఘనంగా మేడే వేడుకలు

**వరంగల్ ప్రతినిధి, మే 1 (జనంసాక్షి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం(మేడే)సందర్భంగా గిర్నిబావి - చలపర్తి గ్రామం న్యూ ముబారక్ రైస్ మిల్ కార్మిక సంఘం హమాలీ పెద్ద మనిషి గాదం రవి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.,గురువారం న్యూ ముబారక్ రైస్మిల్ సమీపంలో కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాల మధ్య చిన్న పెద్ద మనిష శ్రీపతి పోషాలు,కార్మిక సభ్యులు సోనబోయిన ఐలయ్య,కుక్కముడి కట్టయ్య,మిట్టపెల్లి సదానందం,గాదం రమేష్, కుక్కముడి ముచ్చం,కుక్కముడి రవి,తోటకూరి మైపాల్,శ్రీపతి రాములు, మాస రాజు,శ్రీను కార్మికుల ఐక్యతకు ప్రతిమ పూనారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ నాయకులు డ్యాగం శివాజీ, బుసాని ఏకాంబరం, గొర్రె నవీన్ లు తదితరులు పాల్గొన్నారు.

## 139వ మేడే వేడుకలు



**భూపాలపల్లి, మే 1 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 179వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా ఏఐటీయూసీ, సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుమారు 22 సెంటర్లలో139 వ మేడే పతాక ఆవిష్కరణ చేశారు. కేటీకే 1 మాటేటి శ్రీనివాస్, కేటీకే 5 దోర్నాల తిరుపతి, కేటీకే6 ఎం మనోజ్ కుమార్, ఓసి2 ఎండి కరీముల్లా, కేటీకే 8 ఎం విజేందర్, ఏరియా వర్క్ షాప్ కొమరయ్య, ఏరియా హాస్పిటల్ తాళ్ల పోషం, రామప్ప కాలనీ నరేష్, కారలు మార్క్స్ కాలనీ శ్రీకాంత్, సతీష్, కృష్ణ కాలనీ జి సత్యనారాయణ, కృష్ణ కాలనీ టిటు క్వార్టర్స్ నల్ల సత్తయ్య,1000 క్వార్టర్స్ లక్ష్మణరావు, ఎంసీ క్వాటర్స్ ఆసిఫ్ భాష, ఆర్టీసీ బస్టాండ్ విజేందర్, శ్రీనివాస్ పైలట్ కాలనీ కొరిమి సుగుణ, జయశంకర్ బొమ్మ, బిల్డింగ్ వర్కర్స్ చిలకాని రాజయ్య, జంగేడు మొండేయ్య, భగత్ సింగ్ నగర్ ప్రవీణ్, సుభాష్ కాలనీ కొరిమి సుగుణ, ఏఐటీయూసీ ఆఫీస్ మోటపలుకుల రమేష్, సుధాకర్ రెడ్డి, మాతంగి రామచందర్, సతీష్, ప్రవీణ్, టీఎస్ జెన్కో కెటిపిపి కోల శ్యామ్, లారీ అసోసియేషన్ సిహెచ్ వీరస్వామి, ఓసి టు సెగ్గం రాజేష్‌లు 139 వ మే డే సందర్భాన్ని పురస్కరించుకొని పతాకావిష్కరణ చేశారు.

## అధికారులు మీ సేవలు అభినందనీయం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.**



**భూపాలపల్లి, మే 1 (జనంసాక్షి):** ఏప్రిల్ 30వ తేదీన పదవి విరమణ చేసిన డిపిఓ నారాయణరావు మరియు జిల్లా బిసి సంక్షేమ అధికారి శైలజ పదవి విరమణ సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ ఉద్యోగ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన అధికారు లను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపిఓ నారాయణరావు మరియు జిల్లా బిసి సంక్షేమ అధికారి శైలజ తమ పదవీ కాలంలో సేవలతో ప్రజల మన్ననలు పొందారని, విధులపట్ల నిబద్ధత చూపారని ప్రశంసించారు. ప్రజలకు అత్యుత్తమ సేవలందించి, ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడంలో ఎంతో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వీరిద్దరి సేవలు ఉద్యోగులకు ఆదర్శమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సహచరులు, కుటుంబ సభ్యులు పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గెజిటెడ్ సంఘ నాయకులు, ఎంపిడివోలు, ఎంపీవోలు,కార్యదర్శులు,బిసిసంక్షేమ శాఖసిబ్బంది

# ఏజెన్సీలో ప్రతి సమస్య పై కొట్లాడేది ఎర్ర జెండా నే

**ఏజెన్సీ గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమాలు..**
**మంత్రి సీతక్క కి విజ్ఞప్తి చేసిన సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్.**



**ములుగు ప్రతినిధి,మే 01(జనంసాక్షి):** ఎటువంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతు లను ఆదుకోవాలని సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్ కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. మేడే పురస్కరించుకొని ఏజెన్సీ లోని అంకన్నగూడెం, జగ్గన్న గూడెం, గొత్తి కోయ గూడెం, లాలయి గూడెం, పెగడపల్లి, దుబ్బగూడెం, రాయిని గూడెం గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో మేడే జెండా ఎగుర వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజెన్సీ సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్ హాజరై మాట్లాడుతూ, ఏజెన్సీ లోని సమస్య లపై పరిష్కారం కొరకు అందరిని కలుపుకొని నిరంతరం పోరాటాలు చేసి పరిష్కారం కొరకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మే డే స్పూర్తితో ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని రవిగౌడ్ పిలుపు నిచ్చారు. ఏజెన్సీ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల తో మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్నందున ఒకే సారి లారీలకు లోడు కావడం లేదని కావున ధాన్యం తడిచి రైతులు నష్ట పోయే ప్రమాదం ఉందని రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ట్రాక్టర్ ల ద్వారా ధన్యాన్ని మిల్లు లకు తీసుకొని పోయే విదంగా అట్టి ట్రాక్టర్ కిరాయి ప్రభుత్వం ఇచ్చే విదంగా కలెక్టర్ చొరవ తీసుకోవాలని అలాగే ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, ట్రక్ చిట్ ధాన్యం కొనుగోలు కేంద్రం లోనే ఇవ్వాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మేడే స్పూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని రవిగౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లోసిపిఎం సినియర్ నాయకులు జంగేటి కోదండయ్య, దగట్ల శోభన్. ప్రజా సంఘాల నాయకులు గుండమిది వెంకటేశ్వర్లు, గొంది సాంబయ్య. బిక్కి నేని కొండల్ రావు, తిరుపతి శ్రీనివాస్, జనగాం కుమారస్వామి, జాడి శ్రీనివాస్, సల్లూరి వెంకటనర్సు, కిరణ్, భరత్, గైకాడి సారస్వామి, ఆనంద్, ఓదెలు, సమ్మికేసు, గట్టు నారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి



**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**చిట్యాల మే1 (జనంసాక్షి):** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అండగా ఉంటుందని జయశంకర్ భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను తహసిల్దార్ కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఒక ఆడపిల్లకు పెళ్ళి చేయాలంటే ఆ తల్లిదండ్రులు ఎంతో కష్టపడాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో పేదింటివారు అప్పులు చేసి పెళ్లిళ్లు చేస్తే ఆ అప్పుల భారం అధికమై అనేక కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని, పేదింటి ఆడపడుచుల పెద్దన్నగా మారిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెళ్లిళ్ల ఖర్చుల భారం తల్లిదండ్రులపై పడొద్దనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి పేరు మీద రూ1, 00,116 కానుకను ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గాజర్ల అశోక్ గౌడ్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, పీఎసిఎస్ వైస్ చైర్మన్ కొమురోజు శ్రీనివాస్, పీఎసిఎస్ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, మొగుళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు, తహసిల్దార్ సునీత, ఎంపీడీవో సుభాష్ చంద్రబోస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాజుల మల్లయ్య గౌడ్, మంద రవీందర్ గౌడ్, కేతిపల్లి తిరుపతిరెడ్డి, చర్లపల్లి శ్రీధర్ గౌడ్, ఎలేటి శివారెడ్డి, పడిదల ప్రకాష్ రావు, మల్సాని రాజేశ్వర్ రావు, క్యాతరాజు రమేష్, క్యాతరాజు లింగమూర్తి, నల్ల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసం అయిన పంటలను పరిశీలించిన ఆర్డీఓ

బెల్లంపల్లి, మే 1, (జనంసాక్షి): బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గుండ్ల సోమారం గ్రామంలో బుధవారం సాయంత్రం కురిసిన వడగళ్ళ వానకు ఇండ్ల పైకప్పులు, వరి, మామిడి, జొన్న పంటలు ధ్వంసం అయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాగా వడగళ్ళ వాన ద్వారా ధ్వంసం అయిన పంట పొలా లను, మామిడి తోటలను, జొన్న చేన్లను, పైకప్పులు ఎగిరి పోయిన ఇళ్లను గురువారం బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ పరిశీలించారు. వడగళ్ళ వాన ద్వారా జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. పంట నష్టం అంచనాను ఉన్నతాధికారులకు నివేదిస్తామని వివరించారు. వడగళ్ళ వాన ద్వారా నష్ట పోయిన రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఆయన వెంట నెన్నెల తహసీల్దార్ మహేంద్రనాథ్, గిర్ధవర్ సులోచన, రెవెన్యూ సిబ్బంది, రైతులు ఉన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**మల్హర్, మే 01(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల పరదిలో మేడే వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. వల్లెంకుంట గ్రామం లో మానేరు భవన నిర్మాణ సంఘము ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి మేడే వేడుకలు జరుకొ న్నారు. ఈ కార్యక్రమం లో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. తిరుపతి,టిఎ కె ఎ జిల్లా నాయకులు ఐ.బాపు, ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి,మానేరు భవన నిర్మాణ మండల అధ్యక్షులు పసుల పోచయ్య, గ్రామశాఖ అధ్యక్షులు శనిగరం సారయ్య, హమాలీల గ్రామ అధ్యక్షులు వేల్పుల లచ్చయ్య,ఉపాధ్యక్షులు బత్తుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొండ్ర రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ మే1(జనంసాక్షి):** ఇచ్చోడ మండల కేంద్రంలోని కోకస్ మన్నూర్ బైపాస్ వద్ద బుధవారం రోజున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదిలాబాద్ వైపు వెళ్తున్న బస్సు లారీ ఆటో వేగంగా వెళ్తుండగా రోడ్డుపై పశువులు అడ్డంగా రావడంతో లారీ బస్సు ఆటో ఢీకొనడంతో నాలుగు ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి.రోడ్డు ప్రక్కన లారీ బోల్తా పడింది. బస్సు ఆటోలో ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు .ఇందులో భాగంగా బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనీల్ జడవ్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రు లను రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లకు అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా క్షతగాత్రులను ధైర్యం చెప్పారు.వీరితో పాటు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ వివిధ మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తాటి నాగరాజు

నూగూర్ వెంకటాపురం మే 01(జనం సాక్షి):- ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో గురువారం కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం బొగ్గుల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తాటి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రశాంతమైన వాతావరణం లో విశాలామైన ప్రదేశాల్లో ఇళ్ళు కట్టుకొని, సహజ సిద్దమైన అడవిలో దొరికే పండ్లు, కాయలు, తింటూ వ్యవసాయం చేయనుకోంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుమావోయిస్టు లను ఏరివేత పేరుతో తెలంగాణ రాష్ట్ర భూభాగంలో ని కర్రే గుట్టల ప్రాంతం లో కేంద్ర బలగలాతో కాగార్ ఆపరేషన్ హెలికాప్టర్ ద్వారా బాంబుల వర్షం కురిపించడం వలన ఎప్పుడు ఏమీ జరుగుతుందో అని ఈ ప్రాంత ప్రజలు భయందోళనకు గురివుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కర్రే గుట్టలో చేపట్టిన కాగార్ ఆపరేషన్ ని నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నూగూర్, వెంకటాపురం, వాజేడు మండలాల భూభాగం చతీష్ ఘడ్ రాష్ట్రం అనుకోని కట్టమైనా అడవి గుట్టలు కొండలు కలిగి విస్తీర్ణమైన భూభాగం కలిగిన కర్ర



గుట్టలలో కన్య సంపద ఉండడం వల్ల ఈ ప్రాంతాన్ని కార్పొరేట్ కంపెనీల బడా బాబులు ఆదాని అంబానీలకు దోశ పెట్టడానికి ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలు ఎల్‌టిఆర్, 1/70 చట్టాలు పార్లమెంటులో చేసినటువంటి చట్టాలను ఉల్లంఘించి ఈ ప్రాంత భూభాగాన్ని కొల్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీర్ల మల్లికార్జున్, శ్యామల వెంకటేశ్వర్లు, సోడి సారయ్య, పాల్గొన్నారు.

# యువత క్రీడల్లోనూ రాణించాలి

-క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు.




**చిట్యాల మే1(జనంసాక్షి):** యువత క్రీడల్లోనూ రాణించాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు అన్నారు. ఈ మేరకు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో క్రీడల శిక్షణ శిబిరాలను వైస్ చైర్మన్ అండ్ మేనేజి ంగ్ డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశానుసారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు హాజరయ్యారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత కోసం క్రీడలను ప్రోత్సహిస్తూ వారిలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు దోహదం చేస్తాయన్నారు తెలిపారు. నేటితరం విద్యార్థులు యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడల పై ఆసక్తిని పెంపొందించుకోవాలి. క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం తోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొనియా డారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోచ్ మహేష్ , జెడ్ పి హెచ్ ఎస్ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు, సీని యర్ క్రీడాకారులు, కే లో ఇండియా కోచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత్వ పాలకుల పట్ల కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి




**నర్సంపేట, మే 1 (జనంసాక్షి):** 139 వ మే డే సందర్భంగా సిపిఐ నర్సంపేట మండల సమితి ఆధ్వర్యంలో మాదన్నపేట రోడ్డు సిపిఐ కాలనీలో అంబేద్కర్ సెంటర్లో ఎఫ్ సి ఐ గోదాం వద్ద బజారు హమాలీ కార్మికులు ఎర్రజెండాలు ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ పాల్గొని ప్రసంగిం చారు.ఆనాడు చికాగో నగరంలో మరణించిన అమరవీరులకు జోహార్లు అర్పించి ఆ అమరవీరులు చిందించిన రక్తంలో ఎరుపెక్కిన జెండాను మరింత ఎరుపెక్కించి కార్మికుల హక్కుల కోసం సాగే పోరాటాలలో కార్మికులు ముందుండి పోరాడాలని ఆనాడు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని ఈనాటి బిజెపి ప్రభుత్వం మోడీ సర్కార్ 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలను తీసుకొస్తూ 12 గంటల పని విధానాన్ని అమలు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇలాంటి విధానాలను కార్మికులు కార్మికులు వ్యతిరేకిస్తున్న మోడీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలు మార్చుకోకపోతే రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందని ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి రమేష్ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, యువజన సమైక్య జిల్లా అధ్యక్షులు అయిత యాకుబ్, సిపిఐ నాయకులు గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, బాదరబోయిన యాదగిరి, బర్ల సందీప్, సాంబరాజు వెంకన్న, శైలజ, మమత, అంశ మంజుల, గుంటి ఉపేంద్ర , పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరిసిన ఆదర్శ విద్యార్థులు



**- ఆదర్శ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు**

**కాటారం మే1 (జనంసాక్షి) :** పదవతరగతిలో అగ్రశ్రేణి ఫలితాలు సాధించిన మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం అభినందించారు. 574 మార్కులు సాధించిన సిరిచందన, సాయిచరణ్య 565, అమూల్య 558 లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శాలువాతో సన్మానించి అభినం దించారు. పదో తరగతిలో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆదర్శ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, తదితరులు ఉన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన తాసిల్దార్



**చిట్యాల మే 1 (జనంసాక్షి):** చిట్యాల మండలం తహసీల్దార్ గా నియమి తులైన ఇమామ్ బాబా షేక్ గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు మర్యాదపూర్వకంగా మొక్కను అందించారు. కాగా ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ హేమా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లింది .ఆర్డిఓ కార్యాల యంలో నాయబ్ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఇమామ్ బాబా షేక్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్ గా నియమించారు.ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు.

# అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులు

**శాయంపేట, మే 1(జనంసాక్షి):** అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భం గా ఐఎన్‌టి యుసి మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిరుపేద కార్మికులకు పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ లాభాలే ధ్యేయంగా అతి తక్కువ వ్యయంతో కార్మికులను వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమాన్యంపై పోరాటాలు చేసి రోజు వారి పని దినాన్ని 8 గంటలకు అమల్లోకి తెచ్చిన ఘనత కార్మికుల ఐక్యతకు నిదర్శనం. దుబాస్ కృష్ణమూర్తి మారేపల్లి రాజు కట్టయ్య బాసని రవి మార్కం డేయ ప్రపంచ రెడ్డి అక్కపాక రాజు రాము పరమేశ్వర్ రమేష్ కోల శీను వీరన్న పాల్గొన్నారు.

# విద్యార్థుల కొరకు వేసవి శిక్షణ శిబిరాలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి మే 1, (జనంసాక్షి):** వేసవిలో విద్యతో పాటు కళలు, చిత్రలేఖనం, పెయింటింగ్ లతో పాటు శారీరక కార్యకలాపాలలో విద్యార్థులకు శిక్షణ అందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో వేసవి శిక్షణ శిబిరం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో కళలు, చిత్రలేఖనం, పెయింటింగ్, క్రీడాంశాలలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. శిక్షణ శిబిరాల నిర్వహణ కొరకు జిల్లాలోని 50 పాఠశాలలు సిద్ధంగా ఉన్నాయని, 15 రోజుల పాటు శిబిరాలు నిర్వహించాలని, ఒక్కొక్క శిబిరానికి 50 వేల రూపాయల నిధులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి శిబిరంలో 100 మంది విద్యార్థులకు శిక్షణ అందించాలని, ఉపాధ్యాయులు, వాలంటీర్ల ద్వారా గ్రామ పంచాయతీల వారీగా శిబిరాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు శిబిరాలకు నాయకత్వం వహించాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు విద్య లో ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో జిల్లా టాపర్

# దామరకుంట విద్యార్థిని వైష్ణవి



**కాటారం, మే 01, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో భూపాల్ పల్లి జిల్లా టాపర్ గా కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన ఆకుల వైష్ణవి జిల్లా టాపర్గా నిలిచింది. పదవ తరగతి ఫలితాల్లో 586/600 మార్కులు సాధించి తన ప్రతిభ కనబరిచింది. దామరకుంట గ్రామానికి చెందిన ఆకుల పూర్ణచందర్-దేవరాణి కుమార్తె ఆకుల వైష్ణవి 586 మార్కులతో టాపర్గా నిలిచింది. వైష్ణవి కాటారం మండల కేంద్రంలోని మాంటిసోరి పాఠశాలలో విద్యన్ని అభ్యసి స్తుంది . ఈ విషయం తెలిసిన దామరకుంట గ్రామానికి చెందిన విద్యావేత్త లు, మేధావులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.